సమ్మె చేస్తున్న ఉద్యోగులకు సంఘీభావం

మర్పల్లి, డిసెంబర్ 23 : కొన్ని రోజులుగా తమను రెగ్యులరైజ్ చేయాలని ఆందోళన చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ కింద కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగస్తులకు సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మర్పల్లి, మోమిన్‌పేట మండల శాఖ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండలాధ్యక్షుడు కేశవులు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మండల శాఖ తరపున రూ. ఐదువేలు వారికి ఆర్థిక సాయం అందజేశారు.. కార్యక్రమంలో మర్పల్లి, మోమిన్‌పేట్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండలా ధ్యక్షులు కేశవులు, మధుకర్, ప్రధాన కార్యదర్శులు మహేశ్, జిల్లా నాయకులు వెంకటేశం, మీడియా కన్వీనర్ మహేందర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

కుక్కల బెడద నుంచి కాపాడాలని వినతి

ధారూరు, డిసెంబర్ 23: కుక్కల బెడద నుంచి రక్షణ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ సుశీల్ కుమార్ షిండే కు బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని వాటి నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలన్నారు.కుక్కలు నిత్యం ప్రజలపై పడి కరిచి గాయాలపాలు చేస్తున్నాయని తెలిపారు. కార్యకర్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మండల మాజీ వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్ నాయక్, నాయకులు వెంకటయ్య, శశాంక్, లక్ష్మీకాంత్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీని సందర్శించిన బీఆర్ఎస్ నేతలు

ధారూరు, డిసెంబర్ 23: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థలో ఉన్న పాత భవనం నుంచి పాములు, తేళ్లు వస్తున్నాయని, కోతులు వస్తున్నాయని తెలిపారు. మరోవైపు సమ్మె కారణంగా ఉపాధ్యాయులు విధులకు హాజరు కాకపోవడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. అనంతరం ధారూరు మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, నాయకులు శశాంక్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సత్యనారాయణ, లక్ష్మికాంత్ రెడ్డి, మల్లేష్ గౌడ్, మహేష్‌గౌడ్ ఉన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి

దోమ,డిసెంబర్ 23: మండల పరిధిలోని కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమ వారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం గణిత అధ్యాపకులు మహేంద్ర బహదూర్, ప్రవీణ్ కుమార్‌లను శాలువాలతో సన్మానించారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులు

దౌల్తాబాద్, డిసెంబర్ 22: మండలంలోని దేవర్‌ఫస్లవాద్ గ్రామంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. ఐదు లక్షల నిధులతో చేపట్టిన ప్రాథమిక పాఠశాల భవనం, అలాగే రూ. ఐదులక్షల నిధులతో ఎస్సీ కాలనీలో చేపట్టిన అంగన్‌వాడీ కేంద్రం-1 భవనాలను సోమవారం ఎంపీడీఓ శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, టెక్నికల్ సిబ్బంది జనార్దన్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పాల్గొన్నారు.

అడవి పందిని ఢీ కొన్న వాహనం ..

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మర్పల్లి, డిసెంబర్ 23: అడవి పంది ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటమర్పల్లి శివారులో ఆదివారం రాత్రి జరి గింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోటమర్పల్లి గ్రా మానికి చెందిన కావలి నాగేశ్ (30), బేగరి తుల్జారాం ఇద్దరు కలిసి బైక్‌పై ఆదివారం ఉదయం హైదరాబాద్ వెళ్లి ఇంటికి వెళ్తుండగా రాత్రి 9 గం టల సమయంలో కోటమర్పల్లి గ్రామ శివారులో అడవిపంది ఢీకొట్టింది.. దీంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ అసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొం దుతూ సోమవారం సాయంత్రం నాగేశ్ మృతి చెందాడు.తుల్జారాం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కాగా అడవిపంది అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేశ్ తెలిపారు.

పారదర్శకంగా పని చేయాలి

సమీక్షా సమావేశంలో మాట్లాతున్న ఎంపీడీవో మహేష్‌బాబు

దోమ, డిసెంబర్ 23: అందరూ పారదర్శకంగా పని చేస్తూ మహిళా సమాఖ్యను అభివృద్ధి పథంలో నడపాలని ఎంపీడీవో మహేష్ బాబు, ఏపీఎం సురేశ్ అన్నారు. మం డల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్యలో సోమవారం వీవోఏలకు, వీవో అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించి వీవోఏల పనితీరు, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, లోకోస్ ఎంట్రీ, ఎస్‌హెచ్‌జీ కట్‌ఆఫ్ ఎంట్రీ, ఎస్‌హెచ్‌జీ అకౌంటింగ్, మహిళా శక్తి పథకాలు న్యూ ఎంటర్ ప్రైజెస్ గ్రౌండింగ్, కొత్త సంఘాల ఏర్పాటు తదితర అంశాలపై కూలంకశంగా చర్చించి పలు సూచనలు సలహాలు చేశారు. కార్యక్రమంలో సీసీలు జంగయ్య, నారాయణ, లక్ష్మారెడ్డి, అంజమ్మ, శ్రీశైలం, ఎంఎం ఎస్ కమిటీ సభ్యులు రాధారెడ్డి పాల్గొన్నారు.

ఆశా కార్యకర్త ఆత్మహత్య

నవాబుపేట, డిసెంబర్ 23: ఆశా కార్యకర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని చిట్టిగిద్ద గ్రామంలో సోమవారం జరిగింది. ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చిట్టిగిద్ద గ్రామానికి చెందిన చాకలి అనిత (42) గ్రామంలోనే ఆశా వర్కర్‌గా పని చేస్తున్నది. ఆమె కూతురు స్వాతి భర్త మృతి చెందడంతో తల్లి వద్దనే ఉంటుంది. తన కూతురు జీవితం ఏమవౌతుందోనని మనోవేదనకు గురై గ్రామానికి సమీపంలో గల వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందన్నారు. మృతురాలి కూతురు స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపారు.

ఆర్థిక సాయం

దోమ, డిసెంబర్ 23: కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామ పంచాయతీ అనుబంధ తండా అయిన సక్రియా నాయక్ తండాకు చెందిన కేతావత్ వాల్కీ బాయి ఆదివారం రాత్రి మృతి చెందింది. బీఆర్ఎస్ నాయకుడు వెంకట్ తన అనుచరులతో వాల్కీబాయి అంత్య క్రియలకు గాను రూ.ఐదు వేలు అందజేశారు.

మోసాలకు పాల్పడుతున్న యువకుడిపై కేసు నమోదు

దోమ,డిసెంబర్ 23: నకిలీ ఫోన్ పే యాప్‌తో దుకాణాదారుల యజమానులను మోసం చేస్తున్న కాట్రావత్ వినోద్ అనే యువకుడి పై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై అన్వేష్‌రెడ్డి తెలిపారు. కుల్కచర్ల మండల కేంద్రంలో ఓ పెట్రోల్ బంక్‌లో రూ.నాలుగు వందల పెట్రోల్ పోసుకొని ఫోన్ పేలో డబ్బులు వేశాడు కానీ ఆ డబ్బులు పెట్రోల్ బంక్ నిర్వాహకులకు రాలేదు.ఆ యువకుడి పై అనుమానం వచ్చి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా అది నకిలీ ఫోన్ పే యాప్ అని తేలింది. ఫోన్ పే ద్వారా డబ్బులు వేసినట్లుగా వస్తుంది కాని ఎవరికి కూడా డబ్బులు వెళ్లవని నిందితుడు పోలీసుల సమక్షంలో ఒప్పుకున్నాడని తెలిపారు. ఈ ఉదంతంపై సదరు యువకునిపై చీటింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్వేష్‌రెడ్డి తెలిపారు.

షీటీమ్ పై విద్యార్థులకు అవగాహన

దోమ, డిసెంబర్ 23: ఎస్సీ నారాయణరెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశానుసారం కుల్కచర్ల పోలీసు స్టేషన్ పరిధిలోని పుట్టపహాడ్ ఉన్నత పాఠశాలలో సోమవారం షీ టీమ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇన్‌చార్జి నర్సింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ, పోక్సో చట్టం,బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, ఆన్‌లైన్ మోసాలు, గంజాయి, డ్రగ్స్ నిర్మూలన తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు అపరిచితులు పట్ల జాగ్రత్తగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితుల్లో 100కు గానీ, షీ టీం 181కు గానీ సమాచారం అందజేసి రక్షణ పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం అజ్మాతుల్ల, అధ్యాపక బృందం, షీ టీం సభ్యులు మనీషా, శోభారాణి పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

పరిగి, డిసెంబర్ 23 : పరిగిలోని తుంకులగడ్డలోని స్మృతి ఫెయిత్ చర్చిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడవడం వల్ల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, వైస్ చైర్మన్ అయూబ్, తహసీల్దార్ ఆనంద్‌రావు, ఎంపీడీవో కరీం, కౌన్సిలర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాతున్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి

తాండూరు,డిసెంబర్ 23 : తాండూరు పట్టణ కేంద్రంలోని వైట్ ప్యాలెస్‌లో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న హాజరై కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాండూరు నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ ప్రసిడెంట్ కిరణ్ గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతికి మరోరూపుగా ఏసుక్రీస్తు నిలిచారన్నారు. త్వరలో శిథిలావస్థలో ఉన్న చర్చిలకు పూర్వ వైభవం తీసుకు వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్‌సీ చైర్మన్‌లు, పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీసుల అవినీతిపై విచారణ..

గంజాయి డాన్ నీతూబాయిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం
అక్రమాలను సహించేది లేదు..
ఆబ్కారీ ఈడీ వీబీ కమలాసన్‌రెడ్డి

సిటీబ్యూరో, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ): శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులపై వస్తున్న అవినీతి, అక్రమాలకు సంబంధించిన ఆరోపణలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి స్పందించారు. వెంటనే అధికారులపై వస్తున్న అవినీతి, ఆరోపణల మీద విచారణ జరిపేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. వారం, పది రోజుల్లో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని దర్యాప్తు బృందాన్ని ఆదేశించారు. విచారణ నివేదిక ఆధారంగా అక్రమాలకు పాల్పడే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఈడీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. అంతే కాకుండా గంజాయి డాన్ నీతూబాయిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు వెల్లడించారు. శేరిలింగంపల్లి పరిధిలోని నానక్‌రామ్‌గూడకు చెందిన నీతూబాయిపై ఇప్పటికే ఆబ్కారీ పోలీసులు 25 కేసులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు మరో 7కేసులు నమోదు చేశారని, అయినా నిందితురాలి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో రెండు సార్లు పీడీ చట్టం ప్రయోగించి ,రెండు సార్లు జైలుకు పంపించడమే కాకుండా గంజాయి అమ్మకాలతో కూడబెట్టిన రూ.15.17లక్షల స్థిర, చర ఆస్తులను, ఆమె కుటుంబ సభ్యులైన మధుబాయి నుంచి రూ.25.13లక్షలు, గౌతమ్‌సింగ్ నుంచి రూ.91.21లక్షల అక్రమ ఆస్తులను సైతం జప్తు చేయడం జరిగిందని ఈడీ వివరించారు. ఐటీ కారిడార్ ఉన్న నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో గంజాయిని పూర్తిగా రూపుమాపేందుకు ధూల్‌పేట తరహాలో స్థానికంగా ప్రత్యేక ఎక్సైజ్ బృందాలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ బృందాలు ఇక నుంచి ప్రతి నిత్యం గంజాయి, డ్రగ్స్, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ వంటి నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతినిత్యం తనిఖీలు నిర్వహిస్తారని ఈడీ వెల్లడించారు.

దంపతులపై దాడి

మెహిదీపట్నం, డిసెంబర్ 23 : గంజాయి మత్తులో నలుగురు వ్యక్తులు దంపతులపై దాడిచేసి చంపుతామని బెదిరించారు. ఈ ఘటన లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లంగర్‌హౌస్ హాశంనగర్‌లో నివసించే సయ్యదా ముబిన్ పాతిమా, మీర్ అమీర్‌అలీ దంపతులపై శనివారం రాత్రి ఇంటి వద్ద దాడి జరిగింది. గంజాయి మత్తులో మీర్ అమీర్ అలీ స్నేహితుడైన హాజీ, అబ్దుల్ హసన్, మరో ఇద్దరితో కలిసి వీరిపై దాడి చేసి చంపుతానని బెదిరించి పారిపోయాడు. బాధితుల ఫిర్యాదు మేరకు లంగర్‌హౌస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Eedgi Siddeshwar Goud S/o Eedgi Sailu age: 28 years, Occ: Business, R/o H.No.4-47, Ravulapally Village,Kodangal Mandal, Narayanpet Dist., Applicant/ Borrower / Prop. Holders గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential House bearing H.No. 4-17, having built up RCC area of 516.37 SFT Constructed in plot admeasuring 176.37 Sq.Yrds., situated at Ravulapally Village, kodangal mandal RR Dist., which is bounded as under: East: Seri & Eedgi Venkatappa house, West: Eedgi Sailu Goud house, North: GP Road, South: Open Place.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

షాద్‌నగర్‌లో చోరీ..18.5 తులాల బంగారం మాయం

షాద్‌నగర్, డిసెంబర్ 23: తాళం వేసి ఉన్న ఇంట్లో పట్టపగలు దొంగతనం అయిన ఘటన షాద్‌నగర్ పట్టణంలో సోమవారం వెలుగుచూసింది. బాధితుడి కథనం ప్రకారం షాద్‌నగర్ పట్టణం ఆశా కాలనీకి చెందిన శ్రీనివాస్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. సోమవారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తమ సొంత పనుల కోసం వేరే ఊరు వెళ్లగా, ఆయన ఇంటికి తాళం వేసి తమ పనుల కోసం బయటకు వెళ్లాడు. పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన శ్రీనివాస్‌రెడ్డికి ఇంటి తాళం ఊడిపడి ఉండడాన్ని గమనించాడు. ఇంటి లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో ఉన్న బీరువా తాళం విరిగిపోయి ఉంది. ఎవరో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడినట్లు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు చోరీ వివరాలను బాధితుడిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. బీరువాలో ఉన్న 18.5 తులాల బంగారం నగలను దోచికెళ్లినట్లు బాధితుడు శ్రీనివాస్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పట్టపగలు షాద్‌నగర్ నడిబొడ్డున్న విలువైన బంగారం చోరీఅయిన ఘటన షాద్‌నగర్‌లో చర్చనీయంశంగా మారింది. చోరీ ఘటనలు జరుగకుండ కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు పోలీసులను కోరుతున్నారు

నేటి సమాజానికి సైన్స్ ఎంతో అవసరం

కందుకూరు, డిసెంబర్ 23 : జీవశాస్త్రం అభ్యసనంతో సైంటిస్టులు,డాక్టర్లుగా ఎదుగవచ్చని మండల విద్యాధికారి నరసింహ తెలిపారు. కందుకూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మండల స్థాయి జీవశాస్త్ర టాలెంట్ టెస్టును ప్రారంభించారు. టెస్టుకు మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాశారు. మోడల్ ప్రశ్న పత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. జీవశాస్త్రంలో నైపుణ్యతను పెంపొందించుకున్నట్లయితే సైంటిస్టులు, డాక్టర్లుగా ఎదుగవచ్చని అన్నారు. జిల్లా సైన్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ సైన్స్‌పై అవగాహన కలిగి ఉంటే ఉన్నతలుగా ఎదుగుతారని తెలిపారు. నేటి సమాజానికి సైన్స్ ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం అంజయ్య, గోవర్ధన్‌రెడ్డి, జీవశాస్త్ర సబెక్టు ఫోరం అధ్యక్షుడు రవి, భూక్యానాయక్, మణిమాల, శ్రీనివాస్, శాంతకుమారి, రాంమోహన్, స్టాన్లీ అన్వర్, రాజు, కల్పన,బాలికల పాఠశాల హెచ్ఎం కవిత, విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో తెలుగులో విజేతలుగా తిమ్మాపూరు హై స్కూల్ విద్యార్థిని శ్రీజ, కందుకూరు వి ద్యార్థిని శ్రీజ, ఆంగ్ల మాధ్యమంలో గూడూరు పాఠశాల విద్యార్థి యశ్వంత్, తి మ్మాపూరు పాఠశాల విద్యార్థి అభినవ్, మోడల్ స్కూల్ విద్యార్థి విఘ్నేశ్‌లు ఎంపికయ్యారు, ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ఔటర్ సర్వీస్‌రోడ్డుపై రోడ్డు ప్రమాదం

బీటెక్ విద్యార్థిని మృతి..యువకుడికి తీవ్రగాయాలు

శివాని (ఫైల్)

శేరిలింగంపల్లి, డిసెంబర్ 23: పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వెళ్లి.. తిరిగి హాస్టల్‌కు బైక్‌పై వెళ్తున్న క్రమంలో ఔటర్ రింగ్‌రోడ్డు సర్వీస్‌రోడ్డుపై వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో బీటెక్ విద్యార్థిని మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రాంతానికి చెందిన మెడికల్ షాపు యజమాని నర్సయ్య, పూజ దంపతుల కూతురు శివాని(21) గండిపేటలోని సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. గండిపేట సమీపంలోని మై ఫెరల్స్ గర్ల్స్ హాస్టల్‌లో నివాసం ఉంటుంది. ఆదివారం నిజాంసాగర్ నవోదయ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉండగా.. ఇక్కడే చదివిన శివాని ఉదయం 5 గంటలకు వెళ్లింది.. అనంతరం సాయంత్రం కూకట్‌పల్లిలో బస్సు దిగి దుండిగల్‌లో నివాసం ఉండే స్నేహితుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వెంకట్‌రెడ్డికి ఫోన్ చేసింది. దీంతో అతను వచ్చి.. తన ద్విచక్రవాహనంపై శివానిని తీసుకొని గండిపేట్‌లోని హాస్టల్‌లో దించేందుకు బయలుదేరాడు. మార్గమధ్యలో రాత్రి 1.30 గంటల సమయంలో నానక్‌రాంగూడ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్‌రోడ్డుపై వీరి వాహనాన్ని వెనకనుంచి అతివేగంగా దూసుకువచ్చిన స్కోడా కారు(టీజీ09 3309) ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంపై నుంచి వారిద్దరు కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న రాయదుర్గం పోలీసులు వారిని కొండాపూర్‌లోని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా అప్పటికే శివాని మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వెంకట్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి సైతం విషమంగా ఉండడంతో మదీనాగూడలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. స్కోడాకారును నడిపి ప్రామాదానికి కారణమైన కొండాపూర్ ప్రాంతానికి చెందిన శ్రీకాలేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీకాలేశ్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా మద్యం సేవించనట్లు తెలిసిందని పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
పేరు మార్పు
★నేను ఇప్పలపల్లి లావణ్య, W/o. ఇప్పలపల్లి ప్రభాకర్ గౌడ్, R/o. H.No. 13-229/6/B, ఆఫీసర్స్ కాలనీ, షాద్‌నగర్. నా పేరు G.శశికళ నుండి ఇప్పలపల్లి లావణ్యగా మార్చుకున్నాను. ఇకనుండి అన్నిటికీ ఇదే వర్తిస్తుంది.
NT-327431
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేటి సమాజానికి సైన్స్ ఎంతో అవసరం

డ్రగ్స్ విక్రయానికి యత్నం..
ఇద్దరు అరెస్ట్

మరో వినియోగదారుడు కూడా..

సిటీబ్యూరో, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్ సప్లై చేస్తున్న ఇద్దరు పాత నేరస్థులతోపాటు ఒక వినియోగదారుడిని సౌత్‌వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. అంబర్‌పేట్‌కు చెందిన సోలోమెన్ సుసాయ్‌రాజ్ డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడు. కొకైన్, ఎండీఎంఏ , గంజాయి తీసుకుంటూ 2021 లో స్నేహితుడు అబ్దుతో కలిసి డ్రగ్స్ దందా చేశాడు. రెండు సార్లు పోలీసులకు పట్టుబడ్డారు. 2023లో ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేయడంతో జైలుకు వెళ్లగా.. అక్కడే వేరే కేసులో ఉన్న అంబర్‌పేట్‌కు చెందిన షేక్‌గౌస్ పరిచయం అయ్యాడు. జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత వారిద్దరు కలిసి డ్రగ్స్ తెచ్చి విక్రయించాలనున్నారు. ఈ క్రమంలో గత నెలలో బెంగుళూర్‌కు చెందిన గుర్తుతెలియని వ్యక్తి నుంచి కొకైన్, ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ బ్లాట్స్ కొనుగోలుచేసి.. వాటిని హైదరాబాద్‌లో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో అంబర్‌పేట్‌లో వారిద్దరూ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కారు. అలాగే తార్నాకకు చెందిన మహేశ్ డ్రగ్స్ వాడుతున్నట్లు గుర్తించి అతడిని అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి రూ. 3.35 లక్షల విలువైన ఆరు గ్రాముల కొకైన్, 15 గ్రాముల ఎండీఎంఏ, తదితర డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రాంగణంలోని అమర్ రాజా బ్యాటరీ కంపెనీలో అగ్నిప్రమాదంతో చెలరేగుతున్న మంటలు

బ్యాటరీ కంపెనీలో అగ్నిప్రమాదం..

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 23 : శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న బ్యాటరీ కంపెనీలో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రాంగణంలోని అమర్ రాజా బ్యాటరీ కంపెనీ నిర్మాణం కొనసాగుతున్నది. ఇందులో భాగంగా.. సోమవారం సాయంత్రం 5.10 10 నిమిషాల సమయంలో నిర్మాణంలో ఉన్న 5వ అంతస్తులో వెల్డింగ్ పనులు చేస్తుండగా మంటలు కింద నాలుగో అంతస్తులో ఉన్న ఫ్లైఉడ్ షీట్‌కు అంటుకు